స్థాపితం 1925 రిజిస్టర్ నెం. 11 నం

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి, ఎం.ఏ

సంపుటి: 13 సంచిక: 286 :: హైద్రాబాద్ 18-11-1960 శుక్రవారం :: 4 పేజీలు: 7నయాపైసలు

ఒకే విద్యార్థిగల ఆదర్శ పాఠశాల

నిజామాబాదు, నవంబరు 17

రోమకొండలోని వ్యవసాయ కుటుంబ పాఠశాలలో అనుభవం ఉపాధ్యాయులున్నారు. ఇక్కడ కుటుంబ పాఠశాల నడుపుతున్న అధ్యాపకుడు మాత్రమే.

ఈ పాఠశాలలో ప్రస్తుత సెర్మాకు ఒకే అభ్యర్థి ప్రవేశాన్ని కోరాడు, 1954 అక్టోబరులో వ్యవసాయంలో శిక్షణను నేర్పడానికి ఈ పాఠశాల ఏర్పడినది. ఇట్టి కుటుంబ పాఠశాల రాష్ట్రంలో మరొకటి కలదు. ఈ పాఠశాల నిర్వహణ వ్యయం సాలీనా రు. 175 వేలు.

[illegible] దొంగసర్టిఫికెట్లు

హైద్రాబాద్, నవం 17

[illegible] పాఠశాలలు [illegible] చదివిన చదువుని దొంగ సర్టిఫికెట్లు [illegible] విద్యార్థులపై [illegible] తీసుకోవలగలదని రాష్ట్ర ప్రభుత్వం హెచ్చరించినది. సాంకేతిక మరియు వృత్తి విద్యా సంస్థలలో ప్రవేశాన్ని [illegible] విద్య సౌకర్యాల అనుభవించుటకు [illegible] ఇట్టి అక్రమ చర్యలకు దిగినట్టు ప్రభుత్వానికి వర్తమానం అందినది. ఇట్టి పనికి పూనుకున్నవారినుండి వీరు విద్యాసౌకర్యాలకై పొందిన గ్రాంటును తిరిగి రాబట్టడమేకాక ప్రభుత్వోద్యోగంలో ప్రవేశించడానికి అర్హులుగా చేయబడగలరు.

ఉత్తర ప్రదేశ్, మైసూర్ రాష్ట్రాల మంత్రిత్వ వ్యవహారాలు

తిరిగి ఢిల్లీకి శ్రీ పళ్లం రాజు ప్రయాణం

యూనిటీ ఫ్రంట్ వారు మరికొన్ని షర్తుల పెడుతున్నారని శ్రీ రాజు ప్రకటన

హైద్రాబాద్, నవంబర్ 17

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్ష స్థానానికి అభ్యర్థిగా సూచింపబడే రాష్ట్ర అటవీశాఖామంత్రి శ్రీపళ్ళంరాజు రాష్ట్ర కాంగ్రెసు వ్యవహారాలగూర్చి కాంగ్రెసు హైకమాండుతో సంప్రదించడానికి నేటి సాయంత్రం తిరిగి ఢిల్లీకి వెళ్ళారు.

నిన్న ఉదయమే వీరు ఢిల్లీనుండి హైద్రాబాదుకు తిరిగివచ్చి ఉండి నిన్న వీరు అధికార పక్షంవారితోను ఐక్యఫ్రంట్ నాయకులతోను సంప్రదించారు. తాము అధ్యక్షతను స్వీకరించే పక్షంలో కాంగ్రెస్‌లోనిఉభయ వర్గాలు ఏమేరకు సహకరించేదిగ్రహించడానికి ప్రయత్నించారు. ఇక అధ్యక్ష స్థానాన్ని స్వీకరించేదిలేనిది వీరు నిర్ణయించుకోవాల్సి ఉన్నది. ఢిల్లీకివెళ్ళేముందు పత్రికా ప్రతినిధులు కలవగా తాము ఇక్కడ సాగించిన సంప్రదింపుల సరళిని ఢిల్లీలో కాంగ్రెస్ అధ్యక్షునికి యు.ఎన్.ఢేబర్‌కు నివేదించగలమని అన్నారు.

మీ సంప్రదింపులు ఎంతవరకు జయప్రదమైనాయని అడుగగా యూనిటీ ఫ్రంట్ వారు మరికొన్ని షర్తులుపెట్టారని తాము పి.సి.సి. కార్యవర్గ పునర్నిర్మాణానికి సూచించిన రెండు ప్రతిపాదనల నిరాకరించారని అన్నారు. ఫ్రంట్ వారు కాంగ్రెస్ వ్యవస్థమేరకు తమతో సహకరించుటకు పరిపాలనా వ్యవహారాలలో మాత్రం స్వేచ్ఛను కోరినట్లు వీరు తెలిపారు. శ్రీరాజు ఎల్లుండి హైద్రాబాద్‌కు ఢిల్లినుండి తిరిగి రాగలరు.

యూనిటీ ఫ్రంట్ శ్రీ పళ్ళంరాజు ప్రస్తుత కార్యవర్గాన్ని మార్చరాదని కోరుతున్నది.

నాగార్జునసాగర్ ప్రాజక్టు నిర్మాణం

సంతృప్తికరంగా కొనసాగుతున్నదని మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి వివరణ

హైద్రాబాద్, నవం 17

ప్లానింగ్ మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి నాగార్జున సాగర్ ప్రాజక్టుపని చురుకుగా, సంతృప్తికరముగా సాగుతున్నదని నేడు పత్రికలకు తెలియజేశారు.

ఇంతవరకూ డాం కాంక్రీట్ పనిలో మూడో వంతు, మట్టి పని లో 18 శాతం అయింది. కుడి కాలువ పని 52 మైళ్ళవరకూ అయింది. 135మైళ్ళు మొత్తం అంచనా. ఎడమ కాల్వ పని 48 మైళ్ళవరకూ అయింది. ఇది 105 మైళ్ళు ప్రథమ దశలో కావాలని సంకల్పించబడింది.

ద్వితీయ ప్రణాళికలో మొత్తము ఖర్చు రు. 88 కోట్లు కాగలదు. అంచనా వేయబడింది రు. 82 80 కోట్లు మాత్రమే.

రాష్ట్రంలోని ఆంధ్ర ప్రాంతములో భారీ, మధ్యరకం ఇరిగేషన్ పథకాల క్రింద ద్వితీయ ప్రణాళికలో 6 లక్షల 48 వేల ఎకరాల భూమిని సేద్యానికి తేవాలని సంకల్పించ బడిందని. అందులో 366 వేల ఎకరాలు 1959-60 సంవత్సరము చివరినాటికి అదనముగా సేద్యానికి వచ్చిందనీ ఆయనన్నారు.

తెలంగాణలో భారీ, మధ్యరకము, మైనర్ ఇరిగేషన్ పథకాలక్రింద 433 వేల ఎకరాలను అదనముగా సేద్యానికి తేవాలనుకోగా 1959-60 సంవత్సరం చివరకు 215 వేల ఎకరాలు సేద్యానికి వచ్చినవనీ అన్నారు. ఉభయ ప్రాంతాలలోనూ అంచనాలను నెరవేర్చుటకు తగు ప్రయత్నాలు జరుగుతున్నవన్నారు.

లోకసభ స్పీకరుకు 'టైమ్' పత్రిక క్షమాపణ

న్యూఢిల్లీ, నవం 17

"టైమ్" పత్రిక ఢిల్లీ విలేఖరి లేఖ రకుగా క్షమాపణ చెప్పినదృష్ట్యా ఆ అమెరికా పత్రికలోపడిన విమర్శ విషయమై "కేసు" ను ముగించడానికి నిర్ణయించినట్లు స్పీకర్ శ్రీ అనంతశయనం అయ్యంగార్ నేడు లోకసభలో చెప్పారు.

స్పీకర్ ఆవిలేఖరి లేఖనుసభలోచదివి వినిపించారు. ఎయిర్ ఇండియా పల్లి సిటీ ఉద్యమముపై జరిగిన చర్చ నుద్దేశించడంపై "టైమ్" పత్రిక సంపాదకుడికి తప్పుడు సమాచారము అందినదని ఆ లేఖలో ఉంది.

జాతీయాభివృద్ధి మండలి సమావేశం

డిసెంబర్ 10, 11 తేదీలలో

కొత్తఢిల్లీ, నవంబర్ 17

డిసెంబర్ 10, 11 తేదీలలో ఢిల్లీలో జరుగనున్న జాతీయాభివృద్ధి మండలి సమావేశములో ప్లానింగ్ కమిషన్ మరియు రాష్ట్రప్రభుత్వాలు చర్చించిసిద్ధం చేసిన మూడవప్రణాళిక అంచనాలు మరియు లక్ష్యాలు పరిశీలింపబడగలవు.

గడచిన మూడు మాసాలలోఒక్క మద్రాస్ రాష్ట్రం మినహా మిగతా రాష్ట్రాలన్నీ తమ మూడవ ప్రణాళికా పథకాలపై ప్లానింగ్ కమిషన్‌తో చర్చించినవి. మద్రాస్ గూడా వచ్చేవారం తన మూడవ ప్రణాళికగూర్చి ప్లానింగ్ కమిషన్‌తో సంప్రదించగలదు.

ప్లానింగ్ కమిషన్ ఉపాధ్యక్షులు శ్రీగుల్జారీలాల్ నందా రాష్ట్రాలకు వాని మూడవ ప్రణాళికలకై అంగీకరింపబడిన ఖర్చు రాష్ట్రాల రాబడిఆదాయాలు కేంద్రం ఇవ్వగల సహాయం గూర్చి త్వరలో తెలుపగలరు.

1961-62 సంవత్సరానికి రాష్ట్రాలకు కేంద్రంఇచ్చే సహాయముగూర్చి కేంద్ర ఆర్థికమంత్రి మురార్జీదేశాయి ఆయారాష్ట్ర ప్రభుత్వాలకు వ్రాయగలరు.

తిరుపతి దేవస్థానానికి ఏటా రు. 2 కోట్ల ఆదాయం

వచ్చేటట్లు కృషి చేస్తామని చైర్మన్ శ్రీఅప్పారావు వివరణ

తిరుపతి, నవం 17

తిరుపతి, తిరుమల దేవస్థానంట్రస్టీల బోర్డు అధ్యక్షుడు శ్రీ పైడి నరసింహ అప్పారావు మొన్న యిక్కడ విలేఖరులతో ముచ్చటిస్తూ తిరుపతి దేవస్థానం సాంవత్సరికాదాయాన్ని రు.2 కోట్లవరకూ పెంచించాలని సంకల్పించామన్నారు.

దేవస్థానం బస్సులలో యాత్రికులు ఎట్టి యిబ్బందులు లేకుండా ప్రయాణము చేసేందుకు ఇకముందు మరిన్ని చర్యలు గైకొంటామన్నారు.

కేంద్ర సంస్కృత సంస్థను తిరుపతిలో ఏర్పాటు చేసేందుకు అన్ని విధాలా ప్రయత్నిస్తామనీ, డిసెంబర్‌లో విద్వత్ సదస్సు జయప్రదం చేయడానికి పూనుకొంటామనీ అన్నారు.

తమ కార్యక్రమాలకు బోర్డులోని యితర సభ్యుల, పత్రికలు సహకారం పూర్తిగా ఉండగలదనే ఆశాభావాన్ని ఆయన వెలిబుచ్చారు.

కాంగ్రెస్ హైకమాండ్‌తో సంప్రదింపులు

సంపూర్ణానంద్ రాజీనామాను ఉపసంహరించుకొనే అవకాశం

కొత్తఢిల్లీ, నవంబర్ 17

యు.పి. కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ తన రాజీనామా ప్రతిపాదనను అంగీకరించ నిరాకరించి తన నాయకత్వంపై సంపూర్ణ విశ్వాసాన్ని ప్రకటించినందున డాక్టర్ సంపూర్ణానంద్ యు.పి. ముఖ్యమంత్రిత్వానికి రాజీనామాఇవ్వబోరని భావింపబడుతున్నది.

ఇక్కడికి డాక్టర్ సంపూర్ణానంద్ ప్రధానినెహ్రూ హోంమంత్రి పండిత్ పంత్‌తో సంప్రదింపులు జరుపడానికి వచ్చారు. రుద్రంపూర్‌లో యు.పి. వ్యవసాయ విశ్వవిద్యాలయానికి ప్రారంభోత్సవంచేసి ప్రధానినెహ్రూ ఇక్కడికి వచ్చారు. వారి విమానంలోనే సంపూర్ణానంద్ గూడా వచ్చారు సంపూర్ణానంద్ రేపు యు.పి. రాజధాని లక్నోకు వెళ్ళుతారు.

మైసూర్ కాంగ్రెస్ వ్యవహారాలు

మైసూర్ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ఎస్. నిజలింగప్ప ప్రధానినెహ్రూను కలిసి మైసూర్ పి. సి. సి. కార్యవర్గం ఆ రాష్ట్ర ముఖ్య మంత్రి జట్టిని రాజీనామా ఇవ్వడమో లేక రాష్ట్ర కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ విశ్వాసాన్ని తిరిగి చూరగొనడమో చేయాలని ఎందుకు కోరవలసి వచ్చినదో తెలిపారు. శ్రీ నిజలింగప్ప కాంగ్రెస్ అధ్యక్షుని గూడా కలిశారు. జట్టి ముఖ్య మంత్రిగా ఉండటంవల్ల కాంగ్రెసు పార్టీకి ప్రభుత్వ పరిపాలనకు నష్టం కల్గుతున్నదని పత్రికా ప్రతినిధులకు తెలిపారు వీరు.

రాష్ట్ర మూడవ ప్రణాళిక అంచనాలు

మంత్రి మండలి సమావేశంలో పరిశీలన

హైద్రాబాద్, నవం 17

నేటి మధ్యాహ్నం రాష్ట్ర మంత్రి మండలి సమావేశమై రాష్ట్ర మూడవ ప్రణాళిక వివరాల చర్చించినది. ఇవి త్వరలో ప్లానింగ్ కమిషన్ పరిశీలనకు ఆమోదానికి పంపబడగలవు.

రాష్ట్ర మూడవ ప్రణాళికలో రు 805 కోట్ల మేరకు వ్యయం ప్రతిపాదింప బడినది. ఇందులో రు. 75 కోట్లు భారీ ఇరిగేషన్ ప్రాజెక్టులకు ఆ తర్వాత వ్యవసాయానికి రు. 78 కోట్లు అలాట్ చేయబడినవి. విద్యుచ్ఛక్తి స్కీములకై రు. 62.6 కోట్లు సాంఘిక సంక్షేమం విద్యకై రు. 23.5 కోట్లు వైద్య ప్రజారోగ్యానికి రు. 12 కోట్లు రోడ్డు రవాణాకు రు. 11.5 కోట్లు ప్రత్యేకించ బడినవి.

డిసెంబరు 10, 11 తేదీలలో ఢిల్లీలో జరుగు జాతీయాభివృద్ధి మండలి సమావేశానికి రాష్ట్ర ముఖ్య మంత్రి శ్రీ సంజీవయ్య ప్లానింగ్ సమాచార శాఖలమంత్రి పి. రంగారెడ్డి హాజరవుతారు.

రాధాకృష్ణన్ న్యూయార్కు ప్రయాణం

ప్యారిస్, నవంబరు 17

భారత ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ నేటి మధ్యాహ్నం న్యూయార్క్‌కు వెళ్ళారు. వీరు అక్కడ హార్వర్డు విశ్వవిద్యాలయం ప్రారంభించే ప్రపంచ మత విశ్వాసాల కేంద్రపు ఉత్సవాలలో పాల్గొంటారు. ఎనిమిది రోజులు న్యూయార్క్‌లో ఉంటారు.

సంఘ సంక్షేమ రంగంలో అధికారుల ప్రాబల్యం

ప్రభుత్వం సమాజ కార్యకర్తలను పరిగణించకున్నందుకు శ్రీమతి దుర్గాబాయి విమర్శ

జబల్పూర్, నవం 17

వివిధ సంక్షేమ పథకాల్ని అమలు పరచడంలో శ్రద్ధాసక్తులుగాని, కుతూహలంగాని, మానవతా దృక్పథంగానిలేని అధికారవర్గాలమీదనే ప్రభుత్వము ఎక్కువగా ఆధారపడుతున్నందుకు కేంద్ర సంఘ సంక్షేమ బోర్డు అధ్యక్షురాలు శ్రీమతి దుర్గాబాయి దేశ్‌ముఖ్ విమర్శించారు. సాంఘిక సేవలో అనాదిగా కృషిచేస్తున్నవారికి ప్రభుత్వంనుండి తగు పరిగణన లభించడంలేదని ఆమె అన్నారు.

సంఘ సంక్షేమ రంగంలో అమలు పరచవలసిన పథకాలన్నీ సచివాలయము నాలుగు గోడలమధ్యే తయారై పోతున్నాయనీ ప్రజలమధ్యఉండే సమాజ సేవా కార్యకర్తలు తమ అభిప్రాయాలు తెలిపే అవకాశమేమీ లభించడంలేదనీ శ్రీమతి దేశ్‌ముఖ్ అన్నారు. సంఘ సంక్షేమ పథకాల్ని అమలు పరుస్తున్న సంస్థలకు అవసరమైన ధనసహాయం కల్పించడంలో ప్రభుత్వపు మందకొడితనాన్ని కూడా ఆమె విమర్శించారు.

నాగపూర్ స్త్రీ సేవా సంఘం వారు 25 పడకలుగల ఒక ప్రసూతి కేంద్రాన్ని నిర్మించారు. దాన్ని ప్రారంభిస్తూ శ్రీమతి దేశ్‌ముఖ్ పై విమర్శ కావించారు. ఈ కేంద్ర నిర్మాణానికి 55 వేలు ఖర్చయింది. నాగపూర్‌కు చెందిన శ్రీమతి కమలాబాయి హాస్పేట్ అనునామె స్త్రీ సేవాసంఘాన్ని స్థాపించారు.

కాంగోలో ఏకపక్ష నిర్మాణం

నాల్గు పార్టీల నాయకులతో లుముంబా ఒప్పందం

లియొపాల్డువిల్లి, నవం 17

కాంగో దేశవ్యాప్తంగా ఏకైక పక్ష నిర్మాణాన్ని ఉద్దేశిస్తూ పాట్రిస్ లుముంబాకు చెందిన నేషనల్ కాంగో లీజ్ పార్టీ, లుముంబా మంత్రివర్గంలో ఉపప్రధానిగాఉన్న ఆంటోనీ జిజెంగా నాయకత్వానగలపొలిటికల్ అఫికన్ పార్టీ, జాసన్ సెంద్యేకు చెందిన బలూకన్ పార్టీ, లుముంబా ప్రభుత్వంలో సమాచార మంత్రిగాఉన్న కిషమూగా నాయకత్వాన గల సెంటర్ కువ్ మెంటు పార్టీలు కలిసి ఒక ఒప్పందం కుదుర్చుకున్నాయి.

వచ్చే వారాంతానికి రానున్న ఆఫ్రికన్ రాజ్యాలతో కూడిన ఐక్యరాజ్యసమితి కన్సిలియేషన్ కమిషన్‌కు యీపార్టీల నాయకులు ఒక మెమోరాండం సమర్పించ దలిచారు. ఈ కన్సిలియేషన్ కమిషన్ పంపే ఉద్దేశాన్ని వ్యతిరేకిస్తూ కాంగో అధ్యక్షుడు కసవుబూ సమితి ఉన్నత కార్యదర్శి హామర్షెల్డుకు ఒక లేఖ పంపాడు.

మోటారుకార్లలో టెలిఫోన్లు

న్యూఢిల్లీ, నవం 17

కార్లలో టెలిఫోన్‌లు ఉండడము యీనాడు బల్జేకియాలో అసాధారణ విషయమేమీకాదు కారులోతోడుగా వెళ్ళునూనే తన యిష్టమొచ్చిన మరి మితో టెలిఫోన్‌లో మాట్లాడుకోవచ్చును.

ఈయంత్రాన్ని రూపొందించడానికి ఇంజనీరు ఫ్రాన్సోబుచ్ వరోప్‌కు దాదాపు ఐదేళ్లు పట్టింది. ఇప్పుడు కార్లలో అమ్మబడుతున్న యిటీవలి నమూనా టెలిఫోను చాల ఉత్తమమయినది. దానిబరువు 5-6 కిలోగ్రాములు ఉంటుంది. ఇది అల్బా పార్టు వేర్స్‌పై పనిచేసే రేడియో టెలిఫోన్; యిది స్వయం చాలక పద్ధతిపై పని చేస్తుంది. మామూలుగా ఇళ్ళలోని టెలిఫోన్‌లకుఉండే ఆటోమేటిక్ డయల్ లాంటిదే ఈయంత్రానికికూడ ఉంటుంది. తనకు కావలసిన నంబరు లిప్పించేదాకా కనెక్షన్ ఏర్పడుతూంది. జెనీవాలోని అంతర్జాతీయ పేటెంట్సు బ్యూరోలో యిదిరిజిస్టరుచేయబడింది.

అకాలి ప్రదర్శకులపై నెహ్రూ కనస్లు

రుద్రపూర్, నవం 17

యు. పి. వ్యవసాయ విశ్వవిద్యాలయానికి ప్రారంభోత్సవం చేస్తున్న సమయంలో అకాలి ప్రదర్శకులు కొందరు పంజాబీ సుబా నినాదాలుచేస్తూ ఆ సమావేశాల్ని భగ్న పరచదలచగా ప్రధాని నెహ్రూ చీవాట్లు పెట్టారు.

ప్రధాని నెహ్రూ పర్యటనయొక్క ఆవశ్యకతను గూర్చి వివరిస్తూనగా నలుగురు నిక్కులు లేచి పంజాబి సుబా జిందాబాద్ అని నినాదాలు చేయడం ప్రారంభించారు. నెహ్రూకు దీనిపై చిరాకెత్తి ఇట్టి నినాదాలు చేయడం బుద్ధిమాలిన పని అని ఇట్టి వారు పంజాబీసుబా ఎక్కడ ఉన్నదో అక్కడికే వెళ్ళవచ్చునని అన్నారు.

విదేశ దౌత్య వర్గాల వద్ద క్యూబా జడ్జీల ఆశ్రయం

హవానా, నవంబరు 17

క్యూబా సుప్రీంకోర్టు అధ్యక్షులు డాక్టర్ ఎమిలియో మెనెన్‌డెజ్ రాజ్యాంగ గ్యారంటీల కోర్టు జడ్జి డాక్టర్ జోస్ మోడెల్ రోమెరో తమ పదవులకు రాజీనామా ఇచ్చి విదేశ దౌత్యవర్గాల వద్ద ఆశ్రయం కోరారు.

ప్రస్తుతం మెనెన్‌డెజ్ అర్జంటైనా దౌత్య కార్యాలయంలోను డాక్టర్ మోరల్ మెక్సికో దౌత్య కార్యాలయంలోను తలదాచు కున్నారని తెలుస్తున్నది.

హత్య కేసులో జన్మఖైదు కొట్టివేత

హైద్రాబాద్, నవంబరు 17

చిత్తూరుజిల్లా సెషన్స్‌జడ్జి ఒక హత్య కేసులో అగ్రిగావలపల్లి గ్రామస్థుడు జి. సెంకటేశ్వర్లకు విధించిన జన్మఖైదు శిక్షను ఆంధ్రప్రదేశ్ హైకోర్టు డివిజన్ బెంచి కొట్టివేసినది.

నిరుద్యోగ సమస్య నివారణకు పైలట్ పథకాలు

రాష్ట్రాలు ప్రారంభించాలని ప్లానింగ్ కమిషన్ సలహా యిచ్చినట్లు వెల్లడి

న్యూఢిల్లీ, నవం 17

ఎక్కువగా నిరుద్యోగ సమస్యతో బాధపడే రాష్ట్ర ప్రభుత్వాలు ఈ సంవత్సరం గ్రామీణ అంగబలాన్ని వినియోగించుకోడానికి ఎక్కువగా పైలట్ ప్రాజక్టుల్ని నెలకొల్పి పురోగమించాలని ప్లానింగ్ కమిషన్ సలహా ఇచ్చినట్లు ప్లానింగ్ మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా నేడు లోకసభలో శ్రీమతి ఇలా పాల్ చౌదరి ప్రశ్నకు జవాబిస్తూ చెప్పారు.

తాముఒకటికంటె ఎక్కువపైలట్ పథకాల్ని చేపట్టినట్లు మైసూరు, కేరళ తెలియజేసినవని ఉపమంత్రి శ్రీ మిశ్రా అన్నారు.

శ్రీశైలంలో పండితారాధ్య పీఠం

మైసూరు మహారాజుచే ప్రారంభోత్సవం

హైద్రాబాదు, నవం 17

20 వ శ్రీశైలం వీరశైవ మహాసభ సందర్భంలో శ్రీశైలంలో పండితారాధ్య పీఠానికి మైసూరు మహారాజుచే ప్రారంభోత్సవం చేయించడానికి ఏర్పాట్లన్నీ పూర్తయినవి.

ఈ సందర్భంలో హైద్రాబాద్ నగర వీరశైవ సమాజ్ అధ్యక్షుడు ఒక పత్రికా ప్రకటన చేస్తూ ఆ ఉత్సవాలకు హాజరు కాగోరేవారు బస్ ఛార్జీలు, భోజన వసతి సౌకర్యాలకు (నవంబర్ 28 న నాగార్జున సాగర్ మహాంతో సహా) రు. 25 ను ఇసామియా బజార్‌లోని 4-7-947 యింటిలో హాకీం వీరభద్రయ్య వద్ద డిపాజిట్ చేయాలని కోరబడుతున్నారు.

వికారాబాద్ సమీపంలో రాలే సైలింజను డీకొనుట

24 గురు విద్యార్థులకు గాయాలు

హైద్రాబాదు, నవం 17

వికారాబాదు సమీపంలో కావలా ఉండని ఒక లెవల్ క్రాసింగ్‌వద్ద ఒక లారీతో రైలు ఇంజను ఢీకొనడంవల్ల 24 గురు పాఠశాల బాలురకు గాయాలు తగిలాయి. ఇందులో ఇద్దరికి తీవ్రంగా గాయాలు తగిలినందున వికారాబాదు ఆస్పత్రిలో చేర్చబడినారు. మరో పదమూడుమంది వికారాబాద్‌లోని రెండు ఆస్పత్రులలో ఇన్‌పేషంట్లుగా చేర్చబడినారు.

వెండిబంగారం పై అమ్మకం పన్ను

గూర్చి రాయబారం

సికింద్రాబాద్, నవంబరు 17

ఆంధ్రప్రదేశ్ వెండి బంగారం పర్తకులు సుమారు 200మంది యీరోజున సాయంత్రం, 5 గంటలకు, శ్రీ బూర్గుగౌరీశంకరయ్యగారి అధ్యక్షతన, శ్రీ బూర్గు మహాదేవు హాలులో సమావేశములు వెండి బంగారంపైన యిటీవల, అధికముగా సేల్స్‌ట్యాక్సును ప్రభుత్వమువారు వసూలు చేయుచున్నారని రేపటిరోజున ఆర్థిక మంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డిని రాయబారముగా వెళ్ళి కలియుటకు నిశ్చయించినారు.

మందుల కంపెనీల ఏజంట్లుగా తయారవుతున్న డాక్టర్లు

ఆంధ్రాయుర్వేదబోర్డు అధ్యక్షుడు డా॥ లక్ష్మీపతి విమర్శ

హైద్రాబాద్, నవంబరు 17

డాక్టరుకు ఆరోగ్య దృక్పథాన్ని కలిగించకుండా రోగదృక్పథము ఔషధ దృక్పథముమాత్రమే కల్గిస్తున్న వైద్య విద్యాబోధన పద్ధతిని ఆంధ్రాయుర్వేద బోర్డు అధ్యక్షుడు డా॥ ఎ. లక్ష్మీపతి విమర్శించారు. ధనవంతులైన మందుల సంస్థలవారు కంటికి నదరుగా ప్రకటనలు చేయడమువల్ల డాక్టర్లు కేవలము మందుల కంపెనీల ఏజంట్లుగా తయారై పోతున్నారని ఆయన అన్నారు.

నిన్న సాయంత్రము ప్రభుత్వాయుర్వేద కళాశాలలో జరిగిన ధన్వంతరి ఉత్సవంలో ప్రసంగిస్తూ డా॥ లక్ష్మీపతి దైనందిన వైద్యరంగములో ఏ విధముగానూ పనికిరాని అనాటమీ, డిజియాలజీ, కెమిస్ట్రీల అభ్యసనము ద్వారా వైద్య విద్యార్థి సమయము చాలవరకు వృథాఅయి పోతున్నదని ఆయన భావించారు.

అమెరికా రష్యాల్లో వైద్యవిద్యార్థులు యీ విషయాలను కేవలం 450 గంటలను వినియోగిస్తూంటే మనదేశములో 4వేల గంటలు వినియోగిస్తున్నారని డా॥ లక్ష్మీపతి అన్నారు.

ఆయుర్వేద కళాశాలలు నవీన వైద్య కళాశాలలను అనుకరించకుండా యితరులు అనుకరించదగిన నమూనా కళాశాలలుగా తయారు కావాలని ఆయన కోరారు.

రాష్ట్ర అటవీ సలహా సంఘం

17 గురి నామినేషన్

హైద్రాబాద్, నవం 17

దిగువ 17 గురు అధికారులను రాష్ట్ర అటవీ సలహాసంఘం సభ్యులుగా ప్రభుత్వం నామినేటు చేసింది. వీరిలో దిగువ పేర్కొన్నవారు శాసనసభ్యులు:-

రంగారెడ్డి, ఎం.ఎల్.ఎ. పాండుకొండ (నిజామాబాద్ జిల్లా) వి. నరసింహారెడ్డి, సూర్యాపేట (నల్గొండ జిల్లా) డి. రామమంతరావు, జగిత్యాల, (కరీంనగరం జిల్లా) పీతాంబరరావు, లక్సెట్టిపేట, (ఆదిలాబాదు జిల్లా) గోకా రామలింగం, జనగామ, (వరంగల్లు జిల్లా) ముసిపిరెడ్డి, అత్మకూరు, (మహబూబు నగరం జిల్లా) పి. వి. రాజేశ్వరరావు, సిద్దిపేట (మెదక్ జిల్లా) మాచరసమాచరాజు, గూడెం, గొంగరాజు మదుగుపోస్టు; వయా చింతపల్లిగూడెం తాలూకా విశాఖపట్నం జిల్లా ఎల్. లక్ష్మణదాస్, కొమ్ముసారిపల్లి, పార్వతీపురం తాలూకా శ్రీకాకుళం జిల్లా పి గుర్రాజు, కాకినాడ, కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ ఉపాధ్యక్షుడు కాకినాడ, సి. పాండ్. ఎస్. ఆర్. సి పాండ్. వి. మూర్తిరాజు, తాడేపల్లిగూడెం (పశ్చిమ గోదావరి జిల్లా),

బ్రిటనులో రోడ్డు ప్రమాదాలు

ప్రతి 81 నిమిషాలకు ఒక చావు

లండన్, నవం 17

గత సంవత్సరంలో ప్రతి 81 నిమిషాలకు ఒకరెవరో బ్రిటన్‌లో రోడ్డు ప్రమాదాలవల్ల చనిపోయినట్లు తేలింది. అలాగే ప్రతి 91 సెకండ్లకు ఒకరు గాయపడ్డారు.

కార్మికసంఘం నమోదు

హైద్రాబాద్, నవంబర్ 17

రాజమండ్రి బట్టల దుకాణోద్యోగుల సంఘం, రాజమండ్రి 1926 కార్మిక సంఘాల చట్టంక్రింద నమోదు చేయబడింది. దీని అధ్యక్షుడు శ్రీ పి. వెంకటేశ్వర్లు, కార్యదర్శి శ్రీ ఆర్. రామకృష్ణారావు.

పి. పాపారావు, కోనూరు (కడప జిల్లా) డి. పాండురంగారెడ్డి, గిద్దలూరు (కర్నూలు జిల్లా) ఎం. నాగిరెడ్డి, (మాచెర్ల ఇరిగేషన్ పిల్లి, దాచేపల్లి పోస్టు గుంటూరు జిల్లా. చెంగలాంపు పాలెము, చిత్తూరు జిల్లా. పైవారు కాకి టి. భాస్కరరావు, విజ్ఞానవారి ప్రతినిధి, (హైద్రాబాదు.) కలపవర్తకుల సంఘం అధ్యక్షుడు, రాజమండ్రి ఈ సలహాసంఘములో కలరు. ఈ అధికార సభ్యుల కాలపరిమితి 1961 నవంబరు 12 మొదలుకుని 2 సంవత్సరాలు ఉంటుంది.

రేడియో గ్రామీణగోష్ఠి

సర్వేలులో వార్షికోత్సవసభ

నల్లగొండ, నవం 17

ప్రజాస్వామ్య విధానానుగుణంగా దేశములో అభివృద్ధి నెందుతున్న ప్రజావ్యవస్థ రేడియో గ్రామీణగోష్ఠి అని రాష్ట్ర ప్రణాళికామంత్రి శ్రీ పి. రంగారెడ్డి మొన్న సర్వేలు గ్రామములో రేడియో రూరల్ ఫోరము వార్షికోత్సవానికి అధ్యక్షత వహిస్తూ అన్నారు.

ఈ రేడియో రూరల్ ఫోరము ద్వారా అక్షరాస్యతా ప్రబోధం జరిగి సమష్టి ఆలోచనావద్ధతి అలవాటై సర్వజనుల ప్రయోజనానికి అందరూ కలిసి పనిచేసే తత్వం ఏర్పాటు అవుతున్నందున చాలా ఉపయోగకరంగా ఉందని శ్రీ పి. రంగారెడ్డి అన్నారు. రేడియోద్వారా విజ్ఞాన ప్రచారము యీ రూరల్ ఫోరము ప్రధానోద్దేశమనికూడా ఆయన అన్నారు.

గత ఏడాదిముడి ఆంధ్రప్రదేశ్‌లో 105ఫోరంలు మొత్తము 18జిల్లాల్లోని 78 బ్లాకుల్లో ఏర్పడ్డాయి. మహబూబ్ నగర్, మెదక్ జిల్లాలు యింకా చేరలేదు.

డాక్టర్ ఎం.కె.పండిత్

ప్రిన్సిపాల్ మేడికల్ కాలేజి మొహతెమీం ఉస్మానియా ఆసుపత్రి పెషెంట్లు యిట్లు వ్రాయుచున్నారు: నేను గత కొలది దినములలో డాక్టర్ లుఖ్మాన్ గారిని కలియుట తటస్థించినది. వారిచే నా కంటి పరీక్ష చేయించితిని ఎందుకన నా కంటి అద్దములవలన బాధచెందుచుంటిని. నాకంటి పరీక్ష చేసినందుకుగాను నాకు తృప్తికలిగి ఆనందము చేకూరినది. మంచిగా పరీక్షించిరి. వీరు కంటి పరీక్షలో చాలా నేర్పరి అనుటలో ఏలాటి సందేహము లేదు. వారు రెఫ్రాక్షన్ టెస్టు (కంటి పరీక్ష చేయు చీకటిగదిలో చాలనేర్పరి. నేను నా మిత్రులద్వారా వారి సంగతి విని నా వయస్సుకు అనువగు మంచి అద్దములు ఇవ్వగలరని నమ్మితిని నా నమ్మకము నిజమని రుజువైనది. వారు పరీక్షించి యిచ్చిన అద్దములు ఇపుడు వాడుచున్నాను. చాలా నమ్మకమైనవి. నా కండ్లకొరకు వారు యిచ్చిన ములాము చాల లాభకరమైనది. వీరి ప్రతి పని ప్రతిభావంతముగా ఉండునని నా అనుభవమువల్ల తెల్పుచున్నాను. వీరు తమ ప్రతిభతో చాల కాలము ప్రజా సేవ చేయుదురు గాక యని దేవుని ప్రార్థిస్తున్నాను. రెఫ్రాక్షన్ అనునది ఒక కళ మరియు డాక్టర్ గారు యీ కళలో అనుభవముగల ఉపాధ్యాయుడు.

సం॥ ఎం. కె. పండిత్,
(ఎం. ఎ. ఎం. ఆర్. సి. పి. డి. ఎం. టి. బి. డి.)
కాచీగూడ స్టేషన్ రోడ్డు,
హైద్రాబాద్.

రు. 5/-కు కెమెరా!

మా టైన్ సిస్టమ్ పథకము ద్వారా అందమైనట్టి ఇంగ్లీషు ఫోల్డింగ్ కెమెరాను రు. 5/-లకు పొందండి. పోస్టేజి రు. 1/25 అదనము.

గమనిక: మా కాశ్మీర్ సెంట్‌ను అభివృద్ధిచేయుటకు ఈపథకము ప్రవేశపెట్టబడినది. దీనిని వినియోగించుకోండి!

Indian Chamber of Seience.
[G. P. H.] Jullundur City

గడియారము రు. 6/ లకే

టైన్ సిస్టంవలన 15 జువల్సు గల 5 సంవత్సరముల గ్యారంటీ గల చేతిగడియారము పొందండి. తపాలా ఖర్చు 1-25 అదనం. ఈ విధానం మా హానీమూన్ సెంటును ప్రచారం చేయడానికి ప్రవేశపెట్టితిమి. ఈ పద్ధతి మీకు నచ్చనియెడల డబ్బు వాపసు చేయబడును.

London Trading Agency,
(G P- 3.) Jullundur, City.

శార్వరి సం॥ కార్తిక బ॥ చతుర్దశి ఉ 7-48 అమావాస్య తె 5-16
స్వాతి ఉ 7-4 విశాఖ తె 5-15
వ వ 12-15 మొ: 1-44 వరకు
(శాలివాహన శకము: 27-8-1882)
1960 నవంబరు 18 శుక్రవారము

"వినుబండారము వెరుగని జనపతికి
బలంబు మిత్త్రి సంపదయును గల్గునె బల
మిత్త్రి విహీనునకొనరునె రాజ్యంబు విభవ
మున్నతమగునే."

- భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్. నెం. 35280

1960 నవంబరు 18

శుక్రవారము

చైనా దురాక్రమణలు-శ్వేత పత్రము

చైనా దురాక్రమణలనుగూర్చి వివరించు శ్వేత పత్రము

నొకధానిని భారత ప్రభుత్వము లోకసభ ముందుంచినది. ఈ శ్వేత పత్రములో గడచిన కొన్ని నెలలయందు చైనా గావించిన దురాక్రమణలు సవివరముగా పేర్కొనబడినవి. చైనా పంపిన సమాధానములు, వానికి భారత ప్రభుత్వము నిరాకృతి, అందుకు కారణాలు యీ శ్వేత పత్రములో విశదీకరింపబడినవి. రెండు పర్యాయములు భారత ప్రభుత్వము చైనా ప్రభుత్వానికి తీవ్ర ఆక్షేపణలను గావించినది. మొదటి ఆక్షేపణలో నలుబది తొమ్మిది దురాక్రమణలు పేర్కొనబడినవి; రెండవదానిలో యేబది రెండు దురాక్రమణలు పేర్కొనబడినవి. ఈవిధముగా చైనా దురాక్రమణలనుగూర్చి భారత ప్రభుత్వము ప్రకటించిన శ్వేత పత్రాలలో యిది నాలుగవది. ఈ నాలుగు శ్వేత పత్రాలు చైనా ప్రభుత్వము యొక్క సామ్రాజ్యతత్వపూరితమైన దురాక్రమణ చర్యలను బాగుగా తెలియజేయుచున్నవి.

చైనాప్రభుత్వము పైన పేర్కొనిన ఆక్షేపణలను మొండిగా నిరాకరించినది. అంతే కాదు, తాను గావించిన తప్పులను దాచుకొనుట కొరకు అభూత కల్పనలతోకూడిన,అసత్య పూరితమైన ఆరోపణలను భారత దేశముమీద గావించుట వలన చైనా ప్రభుత్వము యొక్క రాగ గయ్యాళితనము వెల్లడియగుచున్నది. భారత ప్రభుత్వము తీవ్రముగా ఆక్షేపించిన కొన్ని వైమానిక ఉల్లంఘనలకు చైనా ప్రభుత్వము యిచ్చిన సమాధానము మిక్కిలి హాస్యాస్పదముగానున్నది. కొబ్బరిచెట్టు యెందుకు యెక్కినావని అడుగగా దూడ గడ్డి కొరకని ఒక సామెతలో చెప్పబడిన సమాధానమును చైనా ప్రభుత్వము యిచ్చిన ప్రత్యుత్తరాలు జ్ఞప్తి జేయుచున్నవి. మొత్తముమీద చైనా సామ్రాజ్యతత్వపూరిత విధానములో యెటువంటి మార్పు లేదని మరొక పర్యాయము ఋజువగుచున్నది. ఈ శ్వేత పత్రములో చైనా ఆరోపణలకు చక్కగా సమాధానము యీయబడి, చైనా ఉద్దేశాలు బాగుగా నిరూపించబడినవి; భారత ప్రభుత్వము పేర్కొనిన సంఘటనలు అసందిగ్ధముగా ఋజువు చేయబడినవి. ఈవిధముగా యీ శ్వేత పత్రము సకాలములో ప్రకటితమై చైనా స్వరూపమును సంపూర్ణముగా ప్రదర్శింపజేసినది.

చైనా మాటలలో, చేతలలో సర్వదా తన ఆయుధాల యొక్కయు, బలాధిక్యము యొక్కయు గర్వము, దురహంకారము వెల్లడియగుచున్నవి. ఇటువంటి విధానమును అనుసరించుచున్న చైనాతో సామరస్యపూర్వకమైన సమాధానము కుదురగలదని ఆశించుటకు యెంతమాత్రము అవకాశము కనుపించుటలేదు. భారత ప్రభుత్వము అంతర్జాతీయమైన ఒడంబడికలను అమలుజేసి, శాంతియుత విధానాలను అవలంబించవలెనను ఉద్దేశముతో, మిక్కిలి నిగ్రహముతో, ఓపికతో వ్యవహరించినది. కాని యీ నిగ్రహము, యీ ఓపిక బూడిదలో పోసిన పన్నీరైనవి. ఓపి [illegible] కలుగగలదను సత్యమును మనము గుర్తించవలసియుండును.

సరిహద్దు ప్రాంతాలైన భూతాన్, సిక్కిం లనుగూర్చి చైనా ప్రభుత్వముయొక్క దుష్ట ప్రచారముగూడ చైనా విధానాలకు మరొక నిదర్శనముగా నున్నది కావున భారత ప్రభుత్వము చేతులు ముడుచుకొని చిరకాలము కూర్చుండజాలదు. చైనాకు అర్థమగు భాషలో సరియైన సమాధానము చెప్పుట తప్ప మార్గాంతరము కనుపించుటలేదు. ఒకవైపున ఉభయ దేశాల ప్రతినిధులైన ఉన్నతాధికారులు సంప్రదింపులు జరుపుచుండగా, యింకొకవైపు చైనా గావించుచున్న దురాక్రమణ చర్యలు యీ సంప్రదింపులను భగ్నము గావించునవిగా నున్నవి. గడచిన కొన్ని నెలలలో జరిగిన సంఘటనలు గమనించినప్పుడు చైనాతో శాంతియుతముగా వ్యవహారము జరుగగల అవకాశాలు కలవని చెప్పుటకు వీలులేదు. అందుచేత భారత ప్రభుత్వము అప్రమత్తతతో, జాగ్రత్తగా నుండి గట్టిగా వ్యవహరించవలసియుండును. దురాక్రమణలను తొలగించి, భారత వ్యతిరేకమైన దుష్ప్రచారమును నిరోధించి దేశ భద్రతకు, సమైక్యతకు అవసరమైన చర్యలను భారత ప్రభుత్వము తీసికొనవలసియుండును.

రు. 125లకు రేడియో

ఒక ఏడాదిలో అమ్మకానికి సిద్ధం

న్యూఢిల్లీ, నవం 17

చవుకరేడియో సెట్లు ఈ సంవత్సరాంతానికి మార్కెటులో అమ్మకానికి సిద్ధంగా ఉండగలవని యీవేళ లోకసభలో ఒకప్రశ్నకు లిఖిత పూర్వకంగా జవాబిస్తూ పరిశ్రమల మంత్రి శ్రీ మనూభాయిషా తెలిపారు.

ఈ రేడియోల ఖరీదు రు. 125లు ఉంచబడుతుందట.

ప్రభుత్వంతో రేడియో మాన్యుఫాక్చరర్ల సంప్రదింపుల అనంతరం ఒక్కయేడాదిలో 50 వేలు లేదా 80 వేల చవుక రేడియో సెట్లు ఉత్పత్తి చేయడానికి నిర్ణయింపబడిందట.

ఆదిలాబాద్ మున్సిపల్ ఉపాధ్యక్షుని రాజీనామా

ఆదిలాబాద్, నవం 17

ఆదిలాబాదు మునిసిపాలిటీ ఉపాధ్యక్షుడు డా॥ ఎస్. ఎల్. వైద్య (కమ్యూనిస్టు) రాజీనామాను మునిసిపాలిటీ యిటీవలి సమావేశంలో ఆమోదించినది. 1957 నుండి మునిసిపల్ సమావేశాలకు గైర్‌హాజరవుతున్న శ్రీ పి. పోశెట్టి సభ్యత్వాన్ని రద్దుచేస్తూ మునిసిపాలిటీ తీర్మానించినది.

మునిసిపల్ పనివారి ఊరేగింపు

ఆదిలాబాదు మునిసిపల్ కార్మిక సంఘ ఆధ్వర్యంలో మునిసిపల్ కార్మికుల ఊరేగింపొకటి నవంబరు 11న తీయబడింది. బకాయిల్ని చెల్లించాలనీ, డ్రెస్‌ను సరఫరా చేయాలనీ వారు కోరారు.

ఊరేగింపు ప్రధాన వీధుల గుండా వెళ్ళిన తరువాత ఒక బహిరంగసభతో అంతమవుతుంది. మసూద్ అహ్మద్ ఖుర్షీద్, జుగల్ నారాయణ, సయ్యద్ మూసా పాల్గొంగించారు.

కార్మికుల ప్రతినిధివర్గం మునిసిపల్ అధ్యక్షుడు శ్రీరాములునుకలసి కార్మికులతరపున ఒక మెమోరాండమును సమర్పించినది.

సహకార స్పిన్నింగ్ మిల్లు

సహకార ప్రాతిపదికపై ఒక స్పిన్నింగ్ మిల్లును నెలకొల్పడానికి గాను పారిశ్రామిక ప్రాంతంలో భూమిని ఉచితంగా కేటాయించడానికి ఆదిలాబాద్ మునిసిపాలిటీ నిర్ణయించినది.

సబిన్‌స్పెక్టరుపై హత్యాప్రయత్నం

నగర మేజిస్ట్రేట్ ముందు కేసు

హైద్రాబాద్, నవం 17

ఒక పోలీసు ఆఫీసర్ని హత్యచేయడానికి ప్రయత్నించిన నేరానికి చంచలగూడలో ఉంటున్న సయ్యద్ బిల్ అలీ (80) అనే అరబ్‌పై నగరపోలీస్ (నేరాలశాఖ) నగర మేజిస్ట్రేట్ శ్రీ వై. సత్యనారాయణ ముందు ఛార్జి షీటును దాఖల్ చేశారు.

ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం గత జూలై 17న ముద్దాయి రివాల్వర్ ధరించి పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ జి. పుల్లారెడ్డిని హత్య చేయ సంకల్పించాడు. కొన్ని నేరాల విషయమై ఆ సబిన్‌స్పెక్టర్ ముద్దాయిని పట్టుకొన్నాడట.

ప్రధాన మంత్రికి ఎయిర్ మార్షల్ ముఖర్జీ సందేశం

న్యూఢిల్లీ, నవం 17

భారత ప్రధాన మంత్రి శ్రీ జవహర్‌లాల్ నెహ్రూకు నవంబరు 14న వైమానికదళ ప్రధాన కార్యాలయం నుంచి ఈక్రింది లేఖ వచ్చింది. దాని మీద నవంబరు 13వ తేదీ వున్నది. అది ఎయిర్ మార్షల్ సుబ్రతోలో ముఖర్జీ సందేశం.

ఎయిర్ మార్షల్ ముఖర్జీ టోకియోకు బయలుదేరకముందు నవంబరు 5వ తేదీన ఆలేఖ వ్రాశారు. నవంబరు 14వ తేదీ ఉదయానికి తాము న్యూఢిల్లీకి తిరిగి రాజాలనన్న ఉద్దేశ్యంతో ఆలేఖమీద నవంబరు 13 వ తేదీ వేసి, నవంబరు 14 వ తేదీన ఆ లేఖను ప్రధానమంత్రికి అందచేయవలసినదిగా కోరారు. ఎయిర్ మార్షల్ ముఖర్జీ పరమపదించినా, వైమానిక దళ ప్రధాన కార్యాలయం ఆయన కోర్కెను నెరవేర్చింది. ఆయన ఆదేశం ప్రకారం ఆ లేఖను ప్రధాన మంత్రికి అందచేశారు.

ప్రాంతీయ సైన్య, సహాయ వైమానికదళ దినోత్సవం

ప్రాంతీయ సైన్య, సహాయ వైమానికదళ సంయుక్త దినోత్సవం దేశవ్యాప్తంగా యీనెల 19వ తేదీనగాక 26వతేదీన జరుగుతుంది. వైమానిక దళ సిబ్బంది ప్రధాన ఎయిర్ మార్షల్ ఎస్. ముఖర్జీ ఆకస్మిక మరణం కారణంగా యీదినోత్సవాన్ని వాయిదా వేయవలసివచ్చింది.

మర్రూర్ గ్రామములో గ్రంథాలయం

హైద్రాబాద్, నవం 17

నక్కిలకల్ పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ ఎస్. శ్రీనివాసరెడ్డి మర్రూర్ గ్రామములో గ్రామ గ్రంథాలయానికి ప్రారంభోత్సవము చేశారు. ఆయన గ్రామ యువజన క్లబ్ కుకూడ ప్రారంభోత్సవం చేశారు. ఆయన తన ప్రసంగములో పంచవర్ష ప్రణాళికల్ని జయప్రదముగా అమలు జరపడానికి యువజన సంస్థల అవసరాన్ని పేర్కొన్నారు.

బి. డి. ఓ. అయిన శ్రీ కె. మధుసూదనస్వామి, ఎస్. ఇ. ఓ. శ్రీ నరసింహారావు ప్రభృతులుకూడ ప్రసంగించారు.

ప్యారిస్‌లో రవీంద్ర జయంత్యుత్సవాలు

విశ్వమానవ సమైక్యతకై రవీంద్రుని జీవిత కృషిని గూర్చి డా॥ రాధాకృష్ణ అభిభాషణ

న్యూఢిల్లీ, నవం 17

మానవ జాతిలోని అన్నివర్గాలను సానుభూతి, సామరస్యాను బంధాలతో సమైక్య పరచడమే రవీంద్రుని పరమమైన లక్ష్యం అని డాక్టరు సర్వేపల్లి రాధాకృష్ణన్ నిన్న ప్యారిస్‌లో సమితి, విద్యా, వైజ్ఞానిక, సాంస్కృతిక సంస్థ ఏర్పాటు చేసిన టాగూరు శతతమజయంత్యుత్సవాలను ప్రారంభిస్తూ అన్నారు.

కవితలోనేమి, సంగీతంలోనేమి, చిత్రలేఖనంలోనేమి పాతపడిన సాంప్రదాయాలతో తెగతెంపులు చేసుకుని కొత్తపుంతలు తొక్కిన ప్రతిభావంతుడైన కవిగా రవీంద్రుని అభివర్ణిస్తూ, ప్రపంచంలో అజ్ఞాతంగా అదృశ్యంగా ఉన్న ఆన్యోన్యానుబంధాలను అవలోకించగల నిశిత దృష్టి ఆయనకు ఉన్నదనీ, తాను ఊహించిన వసుధైక కుటుంబాన్ని ప్రపంచానికి ఆయన స్ఫుటంగా దోతకం చేయగల్గారనీ, డాక్టరు రాధాకృష్ణన్ అన్నారు. విశ్వమానవ సమైక్యతలో విశ్వాసం కల్పించి ఇతర మానవులతో అనుబంధాలను నిర్మించడానికి ఆయన తన మహనీయమైన ఊహాశక్తిని కళా ప్రతిభను ధారపోశారని డాక్టర్ రాధాకృష్ణన్ వక్కాణించారు. భారతదేశపు ఆదర్శాలు లక్ష్యాలను ప్రేమించడంవల్లనే, రవీంద్రుడు భారత దేశాన్ని ప్రేమించారనీ, టాగూరు మాటలలో "భారతదేశం ఒక నైసర్గిక భూభాగం మాత్రమే కాదు. అది ఒక మూర్తమైన ఆదర్శమనీ" టాగూరు తనను తానే కేవలము ఒక దేశభక్తునిగా ఎప్పుడూ పరిగణించుకోలేదనీ, మానవులు అందరిలోను సహదేశీయులను సహజాతీయులను ఆయన అన్వేషించారనీ, ఉపరాష్ట్రపతి అన్నారు. టాగూరు తన రచనలలో అమరమైన ఆత్మను వెలార్చడానికి కృషి చేశారన్నారు.

రవీంద్ర కవీంద్రుని శతతమజయంత్యుత్సవాలు, అనేక లెక్కప్రకారం వచ్చే ఏడు జరగవలసి ఉంది. కాని సమితి విద్యా, వైజ్ఞానిక సాంస్కృతిక సంస్థ సాధారణ సమావేశం 1962 సంవత్సరాంతానికి పూర్వం జరగదు కనుక ఇప్పుడే యీ సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.

టాగూరు మానవజాతికి వాచా ఒక సందేశాన్ని అందజేయడానికి మాత్రమే రాలేదు. తాను లక్షించిన స్వప్నాన్ని రూపించడానికి ఆయన అవతరించారు. మానవుని దైనందిన జీవితాన్ని ఒక సత్యలోకంలోకి లేవనెత్తడం, ఉద్వేగ భరితమైన శక్తిమంతమైన ప్రవంతిగా దానిని రూపొందించడం ఇదే ఆయన నిర్వర్తించబూనుకున్న మహాకృషి అని డా॥ రాధాకృష్ణ తెలిపారు.

మానవ ప్రకృతిలోని అంతస్సంఘర్షణతోనే ఆధ్యాత్మికాన్వేషణ ప్రారంభం అవుతుంది. ఈ క్షణభంగురమైన ప్రపంచంలో భద్రతకోసం మానవుడు తపిస్తాడు. మానవ ప్రకృతికి అతీతమైనదేదో జగత్తులో ఉన్నదనడానికి అతని యీతపనే తార్కాణం. రెండు ప్రపంచాలకు మధ్య మానవుడు సేతువు" రవీంద్రుడు భగవంతుని శివం, శాంతం, అద్వైతం అనే విశేషణాలతో వర్ణిస్తాడు. భగవంతుడు యీ జగత్తులోనే అంతర్లీనమై ఉన్నాడు. ఈ జగత్తుకు అవల గూడా ఉన్నాడు. "నాకు ఎప్పటికైనా ఈశ్వర దర్శనం చేసుకునే భాగ్యం కలిగితే, ఇది నా చుట్టూ ఉన్న ప్రపంచం ద్వారా, మానవుల ద్వారా, చెట్టుల ద్వారా, పిట్టల ద్వారా ధూళిధూసరితమైన యీ నేల తల్లిద్వారానే సాధ్యం" అని ఆయన వాక్రుచ్చారు.

ఆధ్యాత్మిక దృష్టి,హృదయ వైశాల్యం, సామరస్యభావం కాలక్రమేణా క్షీణించి దేశవినాశానికి దారితీసింది. రవీంద్రనాథ్ టాగూర్ సనాతన ఆచారాలపై తిరుగుబాటుచేసి మత, కుల సంఘర్షణలు, నిర్లక్ష్య వైఖరులవల్ల భారతదేశం పతనమయినదన్నారు. మతంపట్ల పరిపూర్ణ భక్తి విశ్వాసాలు గలవారు దౌర్జన్యాలకు గురిఅయిన వారిపట్ల, పీడిత ప్రజలపట్ల, నిరాశ్రయులపట్ల, సంఘంచే తిరస్కరించబడిన వారిపట్ల విశేష ప్రేమాదరాలు కలిగి వుండాలి. సాంఘిక ఆంక్షలకు లొంగిపోయి, పాత సంప్రదాయాలకు దాసోహ మనడంవల్ల మనం విపరీత బాధలకు గురిఅయాము. అవి మన యుగములో పనికిరావు, ఒక జాతి యొక్క ప్రబల విరోధులు విదేశాల నుంచి వచ్చే శత్రువులుకారు. ఆ జాతిలోని శత్రువులే ప్రబల విరోధులు. వారినుంచి మనలను మనం రక్షించుకోవాలి. అని ఉపరాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ వెల్లడించారు.

శాంతినికేతనాన్ని రవీంద్రునితండ్రి దేవేంద్రనాథ్ టాగూర్ నెలకొల్పారు. అది అతి పవిత్రమయిన ధ్యాన కేంద్రం. అక్కడ రవీంద్రనాథ్ టాగూర్ ఒక పాఠశాలను స్థాపించారు. ఆ పాఠశాల వెనకటి ఋషాశ్రమాలను మైమరిపిస్తుంది. గురుశిష్యులు వివేచనాదృష్టిని అలవరచుకుని ధర్మబద్ధమయిన జీవితం గడుపుతూ సంపూర్ణ విశ్వాసంతో వ్యవహరించారు. అక్కడ విగ్రహారాధన లేదు. ఏ వర్గప్రజల ప్రార్థన పద్ధతులనుగురించి గాని విగ్రహారాధన గురించిగాని అపవిత్రమయిన వాక్కు ఒక్కటికూడా వినపడదు. శాంతినికేతనంలోని పాఠశాల తాలూకు కార్యకలాపాలు హిందూమత సంబంధం కలిగివున్నా అక్కడ బుద్ధుడు, క్రీస్తు, మహాత్ముడు, నానక్‌ల జన్మదినోత్సవాలు జరుపుతారు.

మనది మనదిగా వుంచుకునిపరాయి వాటిని స్వీకరించి మనదానిలో యిముడ్చుకోవాలన్న ప్రాచీనపద్ధతిని పరిరక్షించుకోవాలని రవీంద్రుడు ఉద్బోధించారు. మనదానిని మనము తృణీకరించి పరాయివాటికోసం బిచ్చమెత్తడం సోమరిపోతులైన యాచకులు చేసేపని అని ఆయనవిరసించారు.

భారత దేశం పాశ్చాత్య దేశాలను అనుకరించడాన్ని ఆయనఖండించారు. అయితేపరాయి వాటినన్నింటినీతృణీకరించిమనం ఎదుగూబొదుగూలేకుండా వుండడం కూడా తగదన్నారు. అనుకరణ మాత్రం పనికిరాదనీ, ఇతరులు పనికిరాదని పారవేసినదానిని మనము పరిశీలించుకోడం భావ్యం కాదన్నారు. అనుకరణ అనేది మన అస్థిపంజరాన్ని యితరుల చర్మంతో కప్పుకోవడము వంటిదన్నారు. భారతదేశం పరాధీన దేశంగా బానిసత్వంలో వుండరాదనీ ప్రపంచ ప్రజల మధ్య సామరస్య సాధనకు తన కర్తవ్యాన్ని స్వతంత్రముగా నిర్వహించాలన్నారు. ఐకమత్యమే బలం. అనైకమత్యం పతనానికి దారి తీస్తుంది. కలిసికట్టుగా మనగలిగినశక్తి భారత దేశానికి ఎల్లప్పుడూ వుంది. అనేక ఇబ్బందులూ, సంఘర్షణలకూ లోనైనా భారత దేశం వాటన్నింటినీ తట్టుకుని నిలబడగల్గింది. అట్టి భారత దేశంపై నాకు సంపూర్ణ విశ్వాసమున్నది. ఈనాడు కూడా భారత దేశం పాత కొత్తల మేలు కలయికకు క్రమంగా కృషిచేస్తున్నది. మనమందరమూ ఆ కృషిలో హృదయపూర్వకంగాసహకరించి, దానినిప్రతిఘటించకుండా ముందుకు సాగాలి."

అయితే ఆయన తన జీవితకాలంలో మానవుల ఘోర తప్పిదాలవల్ల గ్రుడ్డి పంథాలవల్ల రక్తపాతం జరిగిన అనేక సంఘటనలను చూశారు. మానవ విలువలుసన్నగిలినప్పుడే నాగరికతక్షీణించి నాశనమై పోతుంది. దురాశ, భౌతికవాంఛలతో మనఅత్మలు కరుడుకట్టుకు పోయినప్పుడు పతనం అనివార్యము అనికూడా రాధాకృష్ణ తెలిపారు.

1941 వ సంవత్సరములో ఆయన మరణించడానికికొలదివారాలముందు తమ 81 వ జన్మదినోత్సవ సందర్భంలో నాగరికతకు విషమస్థితి అన్న విషయముపై ఆయన ఒకవ్యాసం వ్రాశారు.

1937 లో తమ జన్మదినోత్సవ సందర్భంలో రచించిన ఒక గేయంలో తన మానవ కారుణ్య దృష్టి, బాధితుల పట్ల సానుభూతులే తన్ను అతీతుణ్ణి చేసినవన్నారు.

రవీంద్రుడు 1919 ఏప్రిల్ 12 వ తేదీన మహాత్మగాంధికి వ్రాసిన లేఖలో యీక్రింది ప్రార్థన వాక్యాలను చేర్చారు: "నిర్భయంగామాట్లాడేశక్తి, కార్యనిర్వహణశక్తి నాకుప్రసాదించు, ఇదే నా ప్రార్థన. విశ్వమానవ ప్రేమనాలో పెంపొందించు."

ఈనాడు ప్రపంచానికిప్రధానముగా కావల్సింది ప్రత్యేక ధర్మబుద్ధి.

హంగరీలో బాలటన్ సరస్సుకు సమీపంలో 1956 నవంబరు 8 న రవీంద్రుడు ఒక మొక్కను నాటారు. ఆయనప్పుడు వ్యాధినుంచి విముక్తుడై కోలుకుంటున్నాయి. బసలో అతిథుల పుస్తకములోయిలా వ్రాశారు: "నేను ఈ ప్రపంచాన్ని వీడిన తరువాత ఈ మొక్కను చిగుర్చే ఆకులు "రవీంద్ర కవి తన జీవిత కాలమంతా విశ్వ ప్రేమతో గడిపాయి" అని బాటసారులకు ప్రబోధించుగాక." విశేష వైవిధ్యమూ, గంభీరతలతో నిండివున్న ఆయన రచనలన్నింటిలో మానవుడి ఆత్మశక్తి ప్రభావాన్ని నిరూపించారు అని ఉపరాష్ట్రపతి వివరించారు.

ప్రభుత్వోద్యోగుల 'అజ్ఞాత' ఆదాయం

లోకసభలో హోంశాఖలో మంత్రి శ్రీ దాతార్ వివరణ

న్యూఢిల్లీ, నవంబరు 17

ప్రభుత్వోద్యోగులు అధికారంపొందిన వ్యవహర్త ద్వారా గాక ఇతరుల ద్వారా రు. 1000 లకు పైబడిన విలువ గల స్థిరాస్తిని ఖరీదు చేసినప్పుడూ, లేదా విక్రయించినప్పుడు ప్రభుత్వపు పూర్వానుమతి పొందాలి. అధికారం పొందిన వ్యవహర్త ద్వారా గానీ లేదా ఇతరులద్వారా గాని రు. 1000 లకు పైబడిన విలువ గల చరాస్తి క్రయవిక్రయాలు జరిపినప్పుడు ప్రభుత్వోద్యోగులు ఆ విషయాన్ని గురించి ప్రభుత్వానికి తెలియబరచాలి.

ప్రభుత్వోద్యోగుల "అజ్ఞాత" ఆదాయాన్ని నివారించడానికి తీసుకోబడుచున్న చర్యలను గురించి వివరిస్తూ, దేశీయాంగ మంత్రిత్వశాఖలో మంత్రి శ్రీ బి. ఎన్. దాతార్ పై విషయం తెలియజేశారు.

లోకసభలో శ్రీ మోహన్ స్వరూపు అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ ప్రభుత్వోద్యోగులు తమ ఆస్తివిపరాలను ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి పంపేటట్లూ, వాటిని ఆలస్యం లేకుండా పరిశీలించేటట్లూ చూసేందుకు చర్యలు తీసుకోబడుతున్నాయనికూడా మంత్రితెలియజేశారు దేశంలో విద్యుదుత్పాదనశక్తి

